దేవీ ప్రసన్నం

వేంము చదువుకొనేరోజుల్లో పదిమంది కుర్రాళ్ళంకలిసి, ఓడాబామీది పోర్షన్ అద్దెకు తీసుకుని, అందులో, వుండేవాళ్ళం. భార్యని పుట్టింటికంపి, 'హోటలు మెతుకు'లు తింటోన్న మా తెలుగు మాష్టారు కూడా, మాతోబాటు మాలాడ్జీలోనే వుంటుండేవారు. పిల్లలతో బాగా కలిసిపోతారు, కాబట్టి వారంటే పిల్లలందరికీ యిష్టం. ఎక్కువ చనువుగూడాను.

మాష్టారు బహు తమాషా మనిషి. లాడ్జిలో యేవేనా చిన్న చిన్న దొంగతనాలూ అవీ జరిగితే, బహు చాకచక్యంతో దాన్ని తస్కరించిన ప్రబుద్ధుడివద్దనుండి యిట్టేరాబట్టేసేవారు.

"దాన్ని యెవరు తీశారో గుట్టుగా, రాత్రికి రాత్రి, యెవరికీ తెలీకండా నాగదిలో పడేసెయ్యండి. అలా చెయ్యకపొయ్యారా, అనవసరంగా చిక్కులో పడిపోతారు. నాకు దేవీప్రసన్నం వుంది. పూజలో కూచుంటే దొంగవడ్ని యిట్టే కనిపెట్టేసెయ్ గలను." అని భయపెట్టేవారు.

ఎలావొచ్చేదోగాని, తెల్లవారేసరికి ఆ వస్తువుకాస్తా మాస్టారు గదిలో పడివుండేది.

'రోజులు గడుస్తున్నయ్

వేసవికాలం అందరం హాల్లో పడుకునివున్నాం. మాస్టారు మాత్రం తనగదిలో పడుకున్నారు. మాస్టారు పడుకున్న గదికీ, హాలుకీ మధ్య ఓ చిన్నగది వుంది. ఆగదిలోనే మాపెట్టె బేడా అన్నీ వున్నయ్. ఇటు హాల్లో పడుకున్న వాళ్లకి—అటు గదిలో పడుకున్న మాస్టారుకీ—ఆ గదిలో యేం జరిగినా బాగా కనిపిస్తుంది. పన్నెండుగంటలు దాటి వుంటుంది నాకు అప్పుడే మెలకువ వొచ్చింది కళ్లు తెరిచాను. నాయెదురుగుండా,

వి. యస్. చెన్నూర్

యెవరో మా హాల్లోంచే, పిల్లిలా అడుగుమీద అడుగేసుకుంటూ పెట్టెలగదిలోకి వెళుతున్నట్టు కనిపించేసరికి, గుండెలు జల్లుమన్నయ్. దొంగేమో ననుకున్నాను. అరవడానికి ధైర్యంచాలక చూస్తూ వూరుకుండిపోయాను. అతడు తీరాగదిలోకి వెళ్ళి, మేష్టారు పెట్టెమీద వున్నయేదో నల్లనివస్తువుని చేతికి తీసుకున్నాడు. అది కాస్తా చేతిలోంచి జారి, 'ధప్'మని పెట్టెమీద పడేసరికి, నాగుండెలు ఆగిపొయ్యేంత పనైంది. అతడు క్షణంఆగి, నలువేపులా చూచి, మెల్లగావొంగి, దాన్ని అందుకుని, తిన్నగా నాపెట్టెవేపుకే నడిచాడు. మా లాడ్జిలో ఎవరిపెట్టెకీ తాళాలుండవ్. వున్నా వెయ్యడానికి బద్ధకం. అంచేత, అతడు నాపెట్టెని తెరిచి, దాన్ని అందులో పడేసి, తిన్నగా హాలుచేరుకున్నాడు.

వీడెవడో దొంగమాత్రం కాడనీ, లాడ్జిలోని కుర్రాడేననీ, అప్పటిగ్గాని అర్థమయింది కాదు. ముసుగువేసుకుని వుండడంచేత మనిషిని గుర్తుపట్టడానికి వీల్లేకపొయ్యింది.

మొత్తానికి వీడెవడో, నామీద దొంగతనం మోపడానికి వేసిన పన్నుగడ అని, తేలిగ్గా అర్థమయిపోయింది.

ఇంకా యేం జరుగుతుందో చూద్దాం అని, మేలుకుని చూస్తూ వున్నాను. కాని, యేమీ జరగలేదు. దాదాపు అరగంటకాలం యిట్టే గడిచిపోయింది. ఇంతలో మాష్టారు గదిలోంచి మరో వ్యక్తి (తప్పకుండా మాష్టారే అయివుండాలి) మెల్లగా చప్పుడు కాకుండా పెట్టెల గదిలోకి నడిచాడు ఇతడుకూడా నాపెట్టెవేపుకే నడవడం చూచేసరికి ముచ్చెమటలు పోసినై. అతగాడు జేబులోంచి యేదో తీసి పెట్టెమీదికి వొంగి, యేమోచేసి, లేచి వొచ్చిందారినే వెళ్ళిపోయాడు.

వీళ్ళందరూ వొక్కటై నామీద కత్తి కట్టారల్లే వుంది...

నామీద అపనింద వెయ్యాలని చూస్తున్నారు...

ఇంతకీ, వీళ్ళకి నేనుచేసిన అపకారమేవిటి?...

వీళ్ళకి నామీ దెందుకింత కక్ష?...

బుర్రలో యెడతెరిపిలేకుండా, పిచ్చిపిచ్చి ఆలోచన్లు లక్షోపలక్షలు పుత్పన్నమవుతున్నయ్. యెంత ప్రయత్నించినా నిద్ర పట్టడంలేదు. కచ్చేరీలో రెండుగంటలు కొట్టారు. ధైర్యంచేసి, మెల్లగాలేచి, హాలంతా ఓమాటు కలయజూచాను. అందరూ

మంచినిద్రలో వున్నారు. తిన్నగా మాష్టారుగదివద్దకు వెళ్లాను. మాష్టారు కూడా. గుర్రు పెడుతున్నారు. మెల్లగా నాపెట్టెదగ్గరికి చేరుకున్నాను. గుండెల్లో బీతుబీతుగానే వుంది. ఎలాగో పెట్టెతీసి చూచాను. ఆ నల్లని వస్తువు నా పెట్టెలో కనిపించేసరికి కళ్లు గిర్రున తిరిగిపోయినై. అది యేవిటో గాదు. మాష్టారుగారి పర్సు! - చాలా బరువుగాకూడా వుంది. నా అనుమానం కాస్తా దృఢమైంది.

ఈ అపవాదుని తప్పించుకోవడమెలా?...

ఇంతలో, పెట్టె పై భాగంలో చాక్‌పీస్‌తో పెట్టిన యింటూ గుర్తు కనిపించింది.

రాత్రి పుస్తకాలు తీసుకున్నప్పుడు లేనిగుర్తు ఇప్పుడెలా వొచ్చింది?...

బహుశా, మాష్టారుగారువొచ్చి చేసినపని యిదేగాబోలు!...

పెట్టెమీది యింటూ మార్కు తుడిచేసరికి, నా చిన్ని బుర్రలో ఓ చక్కటి ఆలోచన తట్టింది. వెంటనే నాపని కాస్తా ముగించుకుని గుట్టుగా వొచ్చి పడుకున్నాను.

తెల్లవారింది. కొందరింకా నిద్రనుంచి లేవలేదు. మాష్టారు 'నా పర్సు కనిపించడంలేదు, ఎవరు తీశారో చెప్పం'డని గోలపెట్టేస్తున్నారు. పిల్లలందరూ బిక్కమొహాలేసి నుంచున్నారు.

మేష్టారు వరసబెట్టి, అందర్నీ అడిగింతరువాత, ఫక్కున నవ్వి - "నాకు తెలుసురా అబ్బాయిలూ! దాన్నెవరు తీశారో నాకిప్పుడే తెలిసిపోయింది. మీరు చెప్పకపోతే నేను తెలుసుకోలే ననుకొన్నారు కాబోలు!" అన్నారు.



వానర విహారం

—నరసింహారెడ్డి ([illegible]), సిద్దిపేట

కాని ప్రయోజనం లేకపోయింది.

పిల్లలందరూ బిక్కమొహాలేసి నుంచున్నారు. నాగుండెల్లో మాత్రం గుర్రాలు పరుగెడుతున్నయ్.

ఇంతలో మాష్టారు - "అయితే రండర్రా అబ్బాయిలూ! ఆదొంగని యిట్టే పట్టిస్తాను క్షణంలో" అని, అంటూ పెట్టెల గదిలోకి దారి

(48-వ పేజీ చూడండి)

★ దేవీ ప్రసన్నం ★

(43-వ పేజీ తరువాయి)

…రు. పిల్లలందరూ మాష్టార్ని ఎనరించారు.

మాష్టారు క్షణం కన్నుమూసి, తెరచి, ఏదో కనిపెట్టినవాడికి మల్లే చిటిక వేసి - "అరేయ్ యీ పెట్టెల్లో ఓ పెట్టెకి ప్రక్కన చాక్ పీస్‌తో యింటూమార్కు పెట్టి వుంటుంది. ఆపెట్టెని కాస్త యిలా తేండి, చెబుతాను" అని అంటూ …మాగా అక్కడున్న యీజీ చేర్లో కూలబడ్డారు పిల్లలు ఒక్కొక్కటిగా యింటూ మార్కులున్న పెట్టెలన్నీ, అంటే అక్కడున్న అన్ని పెట్టెలూ తెచ్చి మాష్టారు ముందు పడేశారు.

మాష్టారుకి యిదేమీ అర్థం కాలేదు.

"ఇంటూమార్కున్న పెట్టెని …మ్మంటే అన్ని పెట్టెలూ తెచ్చి నా ముందు పడేశా రెందుకురా" అని దీర్ఘం తీశారు.

"అన్నిటికీ వున్నాయండీ! ఇంటూ మార్కులు" అని పిల్లలు జవాబు చెప్పగా మాష్టారు ఆశ్చర్యపడకుండా వుండలేకపోయారు.

స్వయంగా పెట్టెలన్నీ పరీక్షించి- "ఇదేవిటి? పెట్టెలన్నిటికీ యెక్కడివీ …ర్తులు?" అని ముక్కు మీద వేలేసుకున్నారు.

బహుశా, "ఆలీబాబా నలభై దొంగల" కథ జ్ఞాపకానికి వొచ్చి వుంటుంది. మాష్టారి ముఖంలో అప్పటికప్పుడే కళలు మారినై

…లో యింతటివాళ్లుంటారని …నెన్నడూ అనుకోలేదురా నిన్న నాపర్సు కాజేసిన మహానుభావుడెవడో కాస్త కనికరించి పర్సు యిచ్చేస్తే సంతోషిస్తాను." అని అర్థించగానే, ఓమూల నించి— "అదేవిటండీ పూజలో కూచుంటే దేవీప్రసన్నమై దొంగని యిట్టే పట్టిచ్చేస్తుందికదా" అని జవాబు వినిపించింది. పాపం, మాష్టారికీ జవాబు ముల్లులా గుచ్చుకుని వుంటుంది.

"బాగానేవుంది. ఇల్లు గాలి యేడుస్తోంటే, చుట్టకి నిప్పడిగాడంట యెవడో అలావుంది పర్సుపోగొట్టుకుని యేడుస్తోంటే దేవీటదేవీ—" అని బరువుగా నిట్టూర్చారు.

ఇంతలో ఆకుర్రాడు ముందుకొచ్చి—"అదేవిటండీ మాష్టారు. అలా దిగులుపడతారు? కాస్త ఆగండి, ఆదొంగెవడో క్షణంలో పట్టిస్తాను"అని, మావేపుచూచి,— "చెప్పండ్రా చెప్పండి. చెప్పకపోతే అనవసరంగా పరువు పోగొట్టుకుంటారు. నామాట వినండి!" అని, అడిగాడు.

ఎవరూ పలకలేదు నాగుండెల్లో గుర్రాలు పరుగెడుతున్నయ్.

"అయితే వుండండి!" అని, క్షణం కళ్లుమూసి,—"ఆఁ తెలిసింది. అరేయ్, ఆపెట్టె తెరిచిచూడండ్రా" అని, నాపెట్టెవేపు చూపాడు మహా కనిపెట్టినవాడికిమల్లే.

రాత్రి ఆపనిచేసిన ప్రబుద్ధుడితగాడేనేమో!

నాకు భయమేసింది, యేం జరుగుతుందో, యేమోనని. ఇంతలో నాపెట్టెని సోదా చెయ్యడం, కనిపించకపోయేసరికి యీ కొత్త మంత్రగాడి మాటకూడా ఖాళీ కావడం జరిగింది.

పాపం, ఆ కుర్రాడు ఆశ్చర్యంతో నుంచున్నవాడు, నుంచున్నట్టే వుండిపోయాడు.

పిల్లలు అన్నిపెట్టెలూ గాలించేశారు. యెక్కడా చిక్కలేదు

"అదేవిటండి, మాష్టారు? రాత్రి మీరు పర్సు పెట్టెమీదపెట్టి మరిచిపోతే మిమ్మల్ని గమ్మత్తుచేద్దామని నేనేనండీ, ఆ పర్సుని తీసి వాడి పెట్టెలో పడేశాను ఇంతలో యెలా మాయమైందో ఆశ్చర్యంగా వుందండి!" అని కుర్రాడంటోంటే

"అవున్రా అబ్బీ! నీవు తీసి పెట్టెలోవేస్తోంటే నేనూ చూచాను. నిన్ను గమ్మత్తు చెయ్యాలని నీకు తెలీకండా ఆ పెట్టెని కాస్త గుర్తుపెట్టుకువెళ్ళి పడుకున్నాను. తెల్లవారేసరికి, పెట్టెలన్నింటికీ గుర్తులుండడం, పర్సు కాస్త మాయమవడం, ఆశ్చర్యంగానే వుంది" అని, మాష్టారు అందుకున్నారు.

నాకు నవ్వాగింది కాదు. కాని నవ్వితే కథ రక్తి కట్టదు. అంచేత, యెలాగో అతి ప్రయత్నంమీద ఆపుకున్నాను

"అదేవిటండీ! అంత అర్ధరాత్రప్పుడు అతడు మీపర్సు తియ్యడం యేవిటి? - నా పెట్టెలో వెయ్యడం మేవిటి? - మీరు చూడడమేవిటి?- ఇదంతా నిజమే అయితే పర్సు యింతలోకే యెలా మాయమవుతుంది? మీరేదో కలగన్నారల్లే వుంది. మీరే మరిచి యెక్కడేనా పెట్టివుంటారు. మీ పెట్టెలన్నీ

కుర్చీతో కూనిరాగం

(8-వ పేజీ తరువాయి)

కొన్నావచ్చు, తిట్టావచ్చు, ఆడపిల్లలని అగౌరవించే రచనలని మట్టుకూ నేను మెచ్చుకోలేను,

"ఇకనుంచి 'కూనిరాగం'లో అపస్వరాలు పడకుండా ముందుకు సాగిపోతుందని ఆశిస్తున్నాను" అని రాధాకృష్ణమూర్తి గారు, ఆశించినందుకు కృతజ్ఞుణ్ణి, అపస్వరాలూ, 'అపశ్రుతులు' రాకుండా ఉండా అని ప్రయత్నిస్తాం

తాజాకలం: "ఇవాళ పోస్టు లో వచ్చింది" అని వారపత్రిక సంపాదకులు 'శ్రీ రాహిణేయ' అనేవారు "శ్రీ ఆరుద్ర గారి కూనిరాగాలాపనలో అపశ్రుతి" అనే వ్యాసాన్ని అందచేశారు 'శ్రీ రాహిణేయ' గారు వారి పూర్తి నామాన్ని చిరునామాని వ్రాయకపోయినా సర్కారువారి పోస్టు ముద్రమట్టుకు పదరువ్యాసం ఆ పైన్యాకాలు ఉన్న ఊరిలో నే పోస్టు చేసినట్టు తెలుపుతున్నది. ఆ ఊరివారే కాకపోవచ్చునని ... ఆ పైన్యాకాలు పత్రికని కూలంకషంగా చదివినట్టుకూడా వారి వ్యాసంలో నిదర్శనాలు కనబడుతున్నవి

'శ్రీ రాహిణేయ' గారు ముద్రణలో జరిగిన ప్రమాదంవల్ల నేను ఉదహరించిన విద్యార్థి పద్యంలో ఏర్పడిన మార్పులు చూపారు. అందుకు కృతజ్ఞుణ్ణి. అచ్చు తప్పుపడ్డందుకు విచారిస్తున్నాను (అచ్చు తప్పుకి మేము కూడా విచారిస్తున్నాం - సంపాదకుడు)

"ఇటువంటివాళ్లు మాత్రం కాదు లేడీస్ వాళ్లు కేవలం లేడీస్ "

అని ఉండవలసిన పంక్తులలో "కాదు" అనే మాట అచ్చులో ఎగిరిపోయింది ఈ లోపాన్ని చూపెట్టి 'శ్రీ రాహిణేయ' గారు ఇలా వ్రాస్తున్నారు

" ప్రతి శీర్షికకూ మకుటంగా నీతి అనేది ఉండాలి విద్యార్థి ఆడపిల్లల మనస్తత్వాన్ని అంత ధైర్యంగా వర్ణించినా, (అంటే కేవలం వాళ్లమీద దండె త్తడం తప్పే అనాలి) చివరకి తన ఉద్దేశంలో - పైని చెప్పినటువంటి ఆడవాళ్ళు మాత్రం లేడీస్ కాదని వాళ్లు లేడీస్ అని - అట్లా వుండటానికి ప్రయత్నించవద్దనీ ఏదో తోచిన సలహా ఇస్తాడు "

ఇది హాలీవుడ్ చిత్రాల పద్ధతిలో ఉంది చిత్రం పొడుగునా దొంగల నాయకులు, హంతకులు చేసే ఘోరాలని వివరంగా చిత్రించి, వాళ్ళని అమరవీరుల మాదిరిగా చూపించి కొసనిమట్టుకూ "క్రైమ్ డజ్ నాట్ పే" అంటే "నేరం లాభసాటి కాదు" అని హాలీవుడ్ చిత్రాలు ప్రబోధం చేస్తాయి అదేవిధంగా ఆడపిల్లలు చెడ్డవాళ్ళని పాతిక పాదాలు పైగా రాసి వీళ్లు 'లేడీస్' కారు అని చెప్తే సరిపోతుందా? 'శ్రీ రాహిణేయ' గారు సరిపెట్టుకోమన్నా నేను సరిపెట్టుకోలేను

"అసలు పాఠశాలపత్రికలు రసపుష్టిమై ఉండాలంటే కేవల విద్యార్థులరచనలేగాక ఉపాధ్యాయ పండిత వర్గాలవారివి కూడా వుండాలని చాలామంది నమ్మకం. మొదట్లోగా వున్న 'శుభోదయం' అనే శీర్షికలోని సంస్కృత శ్లోకాల భావాన్ని కొద్దిగానో గొప్పగానో చదివి అర్థం చేసుకోనేవారికి ఈ చాటువులంత అర్థంకాని పరిస్థితిలో, ఉపాధ్యాయులే అర్థం చెప్పాల్సినంత అవస్థలో ఉన్నాయంటే అంత గా నమ్మలేకుండా ఉన్నాను విశిష్య భాషాప్రవీణులు విద్యాప్రవీణులు ప్రధానాంధ్ర పండితులు అయిన వారి చాటువులు వారికి తగినట్లుగానే పాండితీ గరిమతో ఒప్పారియి గాని తదప్రవీణులు అపండితులు అయిన వారికి తలనొప్పిగానూ వుండవచ్చు సినిమా కవిత్వంవలె సర్వజన సామాన్యమైందిగా వుండకపోనూవచ్చు దాని కెవరేం చేస్తారు కర్మే ఫలీ" అనీ కూడా 'శ్రీ రాహిణేయ' గారు వ్రాశారు

నేను ఈవారం కూనిరాగంలో మొదట మనవి చేసినట్టు కళాశాల పత్రికలలో అధ్యాపకులు కూడా రచనలు చేయాలి గాని ఔచిత్యం మట్టుకూ అవసరం. అదీ నా విజ్ఞాపన 'శ్రీ రాహిణేయ' గారి ... కంలో ఆ పైన్యాకాలు ... సంస్కృత శ్లోకాలూ, చాటువు విద్యార్థులకి సులభంగా బోధపడే ఉన్నవి అనే అర్థం స్ఫురిస్తున్న తెలుగు పద్యాలకి అర్థం ఉపాధ్యాయులు చెప్పవలసినంత అవస్థ లేదంటున్నా, విద్యార్థులందరికి అంత కావ్యజ్ఞత ఉంటే నేననుకొన్నంత ప్రమాదం ... దన్నమాటే!! ఆ చాటువులలోని ... విద్యార్థులకి బోధపడితే 'అమంగళం ప్రతిహతమగుగాక !'

ఆ ఉన్నతపాఠశాలపత్రికలోని రసం ఎంత ఉన్నతంగా ఉన్నా, చూశాక "శ్రీ ఆరుద్ర గారు గుండెలు కొట్టుకునేఅంత పరిస్థితి ఏర్పడ్డందుకు ఆశ్చర్యం విచారమూ కలిగినవి" 'శ్రీ రాహిణేయ' గారు అంటున్నారు చెయ్యమన్నారు చెప్పండి అన్యాయం జరుగుతున్నప్పుడు గుండెలు బాదుకుండా ఉండలేను ఆ రచనలు పద్ధతి పాఠశాల పత్రిక కాకపోతే నాకు ఇంత ఆశ్చర్యం విచారం కలిగి ఉండేవి కావు

"విమర్శించాలంటే సాహితీ ... కాదు ఏ రంగంలోనైనా ఏవో ... దొరక్కపోవు కాని ఆ విమర్శ సార్థక్యం గావుంటేనే సురభి కుసుమం ... హృదయాల్ని ఆకర్షిస్తుంది లేకపోతే ... లేని గడ్డిపూవే అంటూ ఇంకెటువంటి ... మిస్తా" అని 'శ్రీ రాహిణేయ' గారు ... న్న ముగించారు! నిజమే ... ఉండాలనే విమర్శించాను నా ... చదివి ఇకమీదనైనా విద్యార్థులు ... రచనలు చేస్తే అధ్యాపకులు వాటిని ... మెచ్చుకొన్నా, వాటివిషయాన్ని ... విద్యార్థులని మంచిమార్గంలో పెట్టాలని ఆశించాను. తమ 'పాండితీగరిమ' ఒప్పే శుద్ధశృంగార రసమయపద్యాలు ... శాల పత్రికలో ప్రచురించరని ... తున్నాను

'శ్రీ రాహిణేయ' గారు ఆ ఊరి ... కాబట్టి దయచేసి నా తరఫున ఆ విద్యా... ఆ ప్రధానాంధ్ర పండితుడికీ ఈ ... చెప్పి నా విమర్శని సార్థకం చేయ... తున్నా

[శ్రీ యడవల్లి రాధాకృష్ణమూర్తి పంపిన "కూనిరాగ ప్రతిరాగం" వ్యాసాన్ని, 'శ్రీ రాహిణేయ' గారు "ఆరుద్రగారి కూనిరాగాలాపనలో శ్రుతి" అన్న వ్యాసాన్ని స్థలాభావం వల్ల ముద్రించలేదు వానిలోని ముఖ్యాంశాలను ఆరుద్రగారు ఈవారం 'కూనిరాగ'లో ఉదహరించారు —సంపాదకు

గాలించండి!" అని అందుకున్నాను

"అదేవిట్రా నన్ను ఫూల్‌ని చేస్తున్నావ్! నే కన్నది కల గాదురా నాయనా—నిజమే పర్సు వాడి చేతిలోంచి జారిపడితే చప్పుడుకి మెలకువొచ్చింది. వాడు తీసిందీ నిజమే—నేను చూచిందీ నిజమే" అని, నిట్టూర్చారు మాస్టారు

ఇలా అంటుండగానే పిల్లలు మాస్టారిపెట్టెలు అన్నీ గాలించి, అడుగుపెట్టెలో నున్న పర్సుని బయటికి తీశారు

పర్సుని చూడగానే మాస్టారూ, శాస్త్రి ఆ ఘనకార్యం చేసిన ప్రబుద్ధుడూ, యిద్దరూ ఆశ్చర్యంలో మునిగిపోయారు.

"బహుశా, యిదంతా దేవీ మహిమ అయివుంటుంది" అన్నీ, ఫక్కున నవ్వేశాను ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Ma...